నిజామాబాద్ | కామారెడ్డి
వార్త

## ఎత్తిపోత పథకాలకు భూమి పూజ



**బాన్సువాడ నవంబర్ 15 ప్రభాతావార్త**

బాన్సువాడ నియోజకవర్గంలోనిజాకోర, చందూరు ఎత్తిపోతల పథకంలో భాగంగా వర్ని మండలం జాకోర గ్రామం వద్ద పంప్ హౌజ్ నిర్మాణ సిసీ పనులకు భూమి పూజ చేసిన తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి పోచారం శ్రీనివాస రెడ్డి. అనంతరం సాగునీటి శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించిన స్పీకర్ పోచారం. పనులను నాణ్యతతో, వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించిన స్పీకర్ పోచారం. రూ. 106 కోట్లతో నూతనంగా నిర్మిస్తున్న ఈ ఎత్తిపోతల పథకంతో బాన్సువాడ నియోజకవర్గంలో పదివేల ఎకరాల భూములకు సాగునీరు అందుతుంది. స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు ఆయా శాఖల అధికారులు పెద్దలు పాల్గొన్నారు.

## చిన్నారి కిడ్నాప్‌ను చేధించిన బోధన్ పోలీసులు

**బోధన్, నవంబర్15 ప్రభాతవార్త :**

బోధన్ పట్టణంలో కిడ్నాప్ గురైన పది నెలల పసిపాపను తల్లికి అప్పగించినట్లు ఏసీపీ కిరణ్ కుమార్ తెలిపారు. వివరాల ప్రకారం మేకల లక్ష్మి అనే మహిళ తన 10 నెలల పసిపాపకు ఆరోగ్యం బాగాలేక ఆసుపత్రికి తీసుకువచ్చారు. ఆసుపత్రి ఉన్న కుళాయి వద్ద కాళ్లు చేతులు శుభ్రం చేసుకుంటుండగా పాప కనబడపోయేసరికి, వెంటనే ఆమె బోధన్ పోలీసులను ఆశ్రయించడం జరిగింది. వెంటనే పోలీ సులు స్పందించి సీసీ ఫుటేజీలు పరిశీలించి, అపహరించిన పాపను కనుగొన్నారు. చిన్నారిని అపహరించి అంజలి అనే మహిళ ఇంటికి తీసుకువెళ్లినట్టు వివరించారు. అంజలి పసిపాపను షమీన్ బేగం అనే మహిళకు అప్పగించినట్లు అంజలి పేర్కొంది. షహీన్ బేగం ను విచారించగా ఆమె



ఆ చిన్నారిని హైదరాబాదులో ఉన్న ఫర్వీన్ బేగానికి పెంచుకోవడానికి ఇచ్చినట్లు తెలపడంతో, వెంటనే పోలీసులు హైదరాబాద్ వెళ్లి చిన్నారిని తీసుకురావడంతో పాటు నలుగురు మహిళలపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఆయన వివరించారు. కేసును చేధించిన సిబ్బందిని అభినందించారు. ఈ విలేకరుల సమావేశంలో బోధన్ సిఐ ప్రేమ్‌కుమార్, రూరల్ సీఐ శ్రీనివాస్ రాజ్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## విద్యుత్ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శిగా నాగరాజు

**బిక్కనూర్, ప్రభాతవార్త:**



మండల కేంద్రానికి చెందిన అనంతవరం నాగరాజు ఎల్లారెడ్డి డివిజన్ విద్యుత్ కార్మిక సంఘ ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. మంగళవారం రీజినల్ అధ్యక్షుడు గులాం గౌడ్ ఆధ్వర్యంలో విద్యుత్ కార్మిక సంఘ కార్యవర్గాన్ని ఎన్ను కున్నారు. మండల కేంద్రానికి చెందిన నాగరాజు ఎల్లారెడ్డి విద్యుత్ కార్యా లయంలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. ఈ సందర్భంగా తనపై నమ్మకంతో విద్యుత్ కార్మిక సంఘ ప్రధాన కార్యదర్శిగా నియ మించినందుకు సంఘ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ కార్మిక సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## సూపర్ స్టార్ కృష్ణకు తెరాస నాయకుల నివాళి

**నిజామాబాద్ టౌన్, ప్రభాతవార్త**



ప్రముఖ చలనచిత్ర నటుడు నిర్మాత సూపర్ స్టార్గా పిలుచు కునే సినీ హీరో కృష్ణ మరణం పట్ల తెలంగాణ రాష్ట్ర నాయ కులు స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్సీ కల్వ కుంట్ల కవిత, ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్, ఎమ్మెల్యే బీగాల గణేష్ గుప్తా, వేముల ప్రశాంత్ రెడ్డి ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ వారి కుటుంబానికి, అభిమానులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. తెలుగు సినిమా క్యాతిని పెంచిన అగ్ర హీరోల్లో ఘట్టమనేని శివరామకృష్ణమూర్తి ఒకరు అని వారు తెలిపారు. ఆయన మరణం తెలుగు చలనచిత్ర పరిశ్రమకు తీరనిలోటు అని వారన్నారు.


## మహా రుద్రాభిషేకాన్ని విజయవంతం చేయాలి



**బిక్కనూర్, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని దక్షిణ కాశీగా పిలవబడి సిద్ధ రామేశ్వర స్వామి దేవస్థాన పునర్నిర్మాణ కమిటీ సమావేశం మంగళవారం కమిటీ కార్యాలయంలో నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ పునర్నిర్మాణ కమిటీ అధ్యక్షుడు అందే మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయానికి సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. అనంతరం ఆలయ ఆదాయ, ఖర్చులపై చర్చించారు. ఇటీవల ఆలయంలో వాస్తు దోషాలను నివారించుటకై కమిటీ సభ్యులు కార్యాచరణ నిర్వహించారు. హైకోర్టు సీనియర్ న్యాయవాది పెద్ద బచ్చుగారి రామ్ రెడ్డి కృష్ణవేణి దంపతుల ఆధ్వర్యంలో ఈనెల 19వ తేదీ శనివారం వేద పండితుల సమక్షంలో మహా మృత్యుంజయ హెూమం, శత రుద్రాభిషేకం నిర్వహిస్తున్నందున కార్యక్రమాలను విజయవంతం చేయాలని తీర్మానించారు. అనంతరం ఆలయ కమిటీ డైరెక్టర్లకు భగవద్గీత పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణ అధికారి శ్రీధర్, ఆలయ డైరెక్టర్లు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## దగాకోరుల.. దొంగ దందా...!



- జోరుగా బినామీ రైస్ మిల్లుల భాగోతం
- నిబంధనలకు విరుద్ధంగా వ్యవహారం
- ప్రభుత్వ కమీషన్ కోసం కక్కుర్తి
- పెద్ద మిల్లర్లే సూ(పా)త్రధారులు
- పట్టని ప్రజా ప్రతినిధులు, అధికారులు

**నిజామాబాద్ ప్రతినిధి, ప్రభాతవార్త:**

దొంగలు దొంగలు ఊర్లు పంచుకున్నట్టు రైస్ మిల్లర్లు రైస్ మిల్లర్లు లేవి బియ్యం సేకరణ పంచుకుంటున్నారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవ హరిస్తున్నారు. ఒకరి పేరిట కేటాయింపులు చేసుకొని, మరొక మిల్లులో మర పట్టిస్తున్నారు. దొడ్డిదారిలో తెలివిగా బిల్లులు పొందుతూ, అందినంత సొమ్ము చేసుకుంటున్నారు. ఈ అక్రమ వ్యవహారంలో పెద్ద రైస్ మిల్లర్ల ఆగడాలు రోజు రోజు శ్రుతి మించుతున్నాయి.

### జిల్లాలో ఇలా:

జిల్లాలో సుమారు 6.50లక్షల కుటుంబాలు ఉన్నాయి. ఇందులో సుమారు 4.90లక్షల కుటుంబాలకు తెల్ల రేషన్ కార్డులు ఉండగా, వీరు ప్రతి నెల రేషన్ దుకాణాల ద్వారా ఉచిత రేషన్ పొందుతున్నారు. వీరందరికి ఉచిత బియ్యం పంపిణీకి ఖరీఫ్, రబీ సీజన్ లో వరి ధాన్యం సేకరించి మిల్లర్లకు ఇస్తుంది. సేకరించిన ధాన్యానికి సరిపడా డబ్బులు రైతులకు చెల్లిస్తుంది. రైస్ మిల్లర్లు తిరిగి ఇచ్చిన లేవి బియ్యాన్ని, ప్రజలకు రేషన్ రూపంలో అందిస్తుంది. ఈ కోవలో 2021-22 వానా కాలం పంట సీజన్‌కు సంబంధించి 458 కొనుగోలు కేంద్రాల ద్వారా 89,415 మంది రైతుల నుంచి 6,86,155 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించింది. ధాన్యం విలువ మేరకు రైతులకు రూ. 1340.05కోట్లు వారి బ్యాంక్ ఖాతాల్లో వేసింది. అలాగే యాసంగి పంటకు సంబంధించి 460 కొనుగోలు కేంద్రాల ద్వారా 81,239మంది రైతుల నుంచి 6,35, 905 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించి రైతులకు రూ.1238.59కోట్లు వారి బ్యాంక్ ఖాతాల్లో వేసింది. ఇలా సేకరించిన ధాన్యం సుమారు 200పైబడి ఉన్న రైస్ మిల్లర్లకు ఇచ్చి, గడువులోగా బియ్యం రూపంలో ఇవ్వాలని ఒప్పందం చేసుకుంది. కిలోకు నిర్ణీత మొత్తం మిల్లర్లకు కమీషన్ చెల్లిస్తామని పౌర సరఫరాల శాఖ ఒప్పుకుంది. ఇక్కడే మిల్లర్లు అక్రమాలకు తెరలేపారు. కమీషన్ కోసం మూసీ ఉన్న రైస్ మిల్లుల పేరు మీద సైతం ఒప్పందం చేసుకున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న మిల్లులను సైతం ఒప్పందంలో భాగం చేశారు. దొడ్డిదారిన కమీషన్ పొందేందుకు పెద్ద మిల్లర్లు ఇలా కుట్ర చేశారు. అక్రమంగా లేవి బియ్యం సేకరణకు అనుమతి పొంది, నిబంధనలకు విరుద్ధంగా వ్యాపారం సాగిస్తున్నారు. శాఖలోని ఇంటి దొంగలకు ఇది తెలిసినా, లంచాల మత్తులో నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారు.

### ఈ డివిజన్ల పరిధిలో:

బాన్సువాడ, బోధన్, నిజామాబాద్, ఎల్లారెడ్డి, కామారెడ్డి డివిజన్ల పరిధిలో బినామీ రైస్ మిల్లుల దందా జోరుగా సాగుతోంది. పేరుకు ఒకరి పైన అలాట్మెంట్ జరిగిన మరొకరు మిల్లింగ్ చేయడం పరిపాటిగా మారింది. తాజాగా వర్ని మండలంలోని ఓ రైస్ మిల్లుకు కేటాయించిన ధాన్యాన్ని, మరో రైస్ మిల్లుకు తరలిస్తుండగా కొందరు పట్టుకున్నారు. దీంతో సంబంధిత యజమాని వాళ్లను ప్రాధేయపడి గండం గట్టెక్కారు. బోధన్‌కు చెందిన ఓ ముఖ్య ప్రజా ప్రతినిధి సంబంధీకుల మిల్లులో సైతం ఈ తరహా మోసం యదేచ్ఛగా జరుగుతోంది. అక్రమ దందా కోసమే కొత్తగా వీరు మిల్లులు సైతం స్థాపించడం విశేషం. అక్రమాలకు పాల్పడుతున్న ప్రతి మిల్లులో బినామీ మిల్లులకు కేటాయించిన వరి నిల్వల లెక్కలు ఉండటం లేదు. సరుకు అమ్మేసి ఉన్నట్టు చూపిస్తున్న దాఖలాలు ఎక్కువే. అక్రమ తనఖాలో లోన్లు పొందుతున్న మిల్లర్లు ఉన్నారు. ఈ కారణాలతోనే మిల్లు ఒప్పందం ప్రకారం లేవి బియ్యం సకాలంలో ఇవ్వలేక పోతున్నారు. ప్రజా ప్రతినిధులకు పెద్ద మొత్తంలో మిల్లర్లు ఇస్తున్న ప్యాకేజీలకు వాళ్ళు సైతం కిక్కురుమనకుండా, కుక్కిన పెనులా పడి ఉంటున్నారు. కేంద్ర బృందం తనిఖీల్లో ఈ విషయాలన్ని తేటతెల్లం కూడా అయ్యాయి. అయినా జిల్లా అధికార యంత్రాంగం దీనిపై నోరు మెదపక పోవడం విమర్శలకు తావిస్తోంది. ఇకనైనా రైస్ మిల్లర్ల ఆట కట్టించాలని, ప్రభుత్వ నిధులు దుర్వినియోగం కాకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

## అభివృద్ధికి నిధులు కేటాయించాలి

**బోధన్,నవంబర్ 15 ప్రభాతవార్త :**

బోధన్ నియోజకవర్గంలో అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరుతూ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావును ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ కవిత తో కలసి బోధన్ ఎమ్మెల్యే షకీల్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బోధన్ పట్టణంలోని జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిని 100 నుంచి 250 పడకల స్థాయికి పెంచాలని, శక్కర్ నగర్ లో రెండు వందల పడకల ప్రసూతి చైల్డ్ కేర్ ఆసుపత్రిని మంజూరు చేయాలని కోరారు. సాలూర మండల కేంద్రానికి 30 పడకల ఆసుపత్రిని మంజూరు చేయాలని, బోధన్ మున్సిపాలిటీలోని 14,34 వార్డు లలో బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేయాలని మంత్రిని కోరారు. అనంతరం పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుని కలిసి100 కోట్ల అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు అందజేశారు. పసుపు వాగుపై చెక్ డాం నిర్మాణానికి, జాడి జమాల్పూర్ వద్ద ఎత్తిపోతల పథకాన్ని పునరుద్ధరించాలని కోరారు. రహదారులు భవనాల శాఖ పరిధిలోని డబుల్ లైన్ రోడ్లను పెంచి అభివృద్ధి చేయాలని సింగిల్ లైన్ రోడ్లను డబుల్ లైన్ బిటి రోడ్లుగా మార్చాలని కోరారు. అనంతరం నియోజకవర్గంలోని తండాల అభివృద్ధి కోసం 25 కోట్లు మంజూరు చేయాలని గిరిజన శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ ను కోరారు. నవీపేట్ మండలంలోని నాలేశ్వర్ గ్రామంలో గల రాజా రాజేశ్వరి స్వామి ఆలయ అభివృద్ధికి రెండు కోట్లు నిధులు మంజూరు చేయాలని కోరారు. ఎడపల్లి మండలం జానకంపేటలోని లక్ష్మీనరసింహస్వామి ఆలయ కమిటీని నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ గంగారెడ్డి టిఆర్ఎస్ బోధన మండల కమిటీ అధ్యక్షులు నర్సన్న, రైసస బోధన్ మండల మాజీ అధ్యక్షుడు బుద్దే రాజేశ్వర్, నర్సన్న, రజాక్, తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప ఆలయంలో స్వాములకు నిత్యాన్నదానం

**బోధన్, నవంబర్15 ప్రభాతవార్త :**

బోధన్ పట్టణం రాకాసిపెట్ లోని అయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్ప మాలధారణ వేసిన స్వాములకు నిత్యాన్నదాన కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని సేవా సమితి అధ్యక్షుడు శివన్నారాయణ పేర్కొన్నారు. మంగళ వారం అన్నదాన కార్యక్రమానికి చందన విజయ సాయి దాతలుగా వ్యవహరించారు. నిత్యాన్నదానం రోజు మధ్యాహ్నం 12:30 నుండి 3 వరకు కొనసాగుతుందని అన్నదాన కార్యక్రమ పర్యవేక్షణ, ఆలయ కోషాధికారి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు తూము శరత్ రెడ్డి, శ్రీకాంత్ గౌడ్, అయ్యప్ప స్వాములు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



## బోర్లం గురుకుల బాలికల పాఠశాల ఆకస్మికంగా తనిఖీ

**బాన్సువాడ నవంబర్15 ప్రభాతవార్త**

బోర్లం గురుకుల బాలికల పాఠశాలను మంగళవారం బాన్సువాడ ఎంపీపీ దొడ్లే నీరజ వెంకటరామిరెడ్డి ఆకస్మికంగా చేశారు. బాన్సువాడ మండలం పరిధిలోని బొర్లం క్యాంప్ పరిధిలోని బాలికల గురుకుల పాఠశాలను మధ్యాహ్నం భోజనం సమయంలో బాన్సువాడ ఎంపిపి దొడ్ల నీరజా వెంకట్ రామ్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సం దర్భంగా వారు వసతి గృహంలోనీ విధ్యారినీలను అడిగి వివరాలను తెలుసు కున్నరు, భోజనం ప్రభుత్వం నిర్ణయించిన మెను ప్రకారం సమయానికి పెడుతున్నారా, నాణ్యతగా భోజనం పెడుతున్నారా అని స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా పాఠశాల లోని బాత్రూం లను, వంటశాల, తరగతి గదులను, హాస్టల్ గదులను ఎంపిపి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో బార్లం క్యాంప్ సర్పంచ్, ఉపసర్పంచ్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి

**డిచ్‌పల్లి ప్రభాతవార్త**

జిల్లా కేంద్రంలో జరిగే పి.డి.ఎస్.యూ తెలంగాణ రాష్ట్ర 22 వ మహాసభలను విజయవంతం చేయాలని పి.డి.ఎస్.యూ నిజామాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్‌లి కోరారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ వద్ద తెలంగాణ యూనివర్సిటీ %ౄణూఖ% ఆధ్వర్యంలో మాసవల పోస్టర్స్ విడుదల చేయడం జరిగింది.ఈ సందర్భంగా జన్నారపు రాజేశ్వర్ మాట్లాడుతూ శాస్త్రీయమైన ఆలోచన కలిగిన పి.డి.ఎస్.యూ విద్యార్థి సంఘం తెలంగాణ యూనివర్సిటీ సమస్యలపై నిరంతరం పోరాడుతుందని, %ౄణూఖ% రాష్ట్ర మహాసభలు ఉద్యమాల గడ్డ అయిన నిజామాబాద్ జిల్లా కేంద్రంలో డిసెంబర్ 1,2,3,తేదీలలో జరుపుకుంటుందని, విద్యారంగం లో వస్తున్న మార్పులపై , ప్రైవేట్ యూనివర్సిటీ లపై, జాతీయ నూతన విద్యా విధానం 2020 మరియు మరియు అనేక విద్యారంగా సమస్యలపై రాష్ట్ర మహాసభలలో లోతుగా చర్చించడం జరుగుతుందని, ఇప్పటికే ప్రభుత్వ యూనివర్సిటి లను ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని ప్రశ్నించే గొంతులపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని, రాష్ట్రవ్యాప్త విద్యార్థి నాయకులు మహాసభలకు విచ్చేస్తారని అనేక చర్చలు జరుగుతాయని, కావున యూనివర్సిటీలో ఉన్నటువంటి ప్రొఫెసర్లు, మేధావులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ప్రజాస్వామ్య వ్యవస్థలో పార్లమెంట్, అసెంబ్లీ అత్యుత్తమైనవి

### సభాపతి పోచారం శ్రీనివాస్ రెడ్డి

**బాన్సువాడ, నవంబర్15, ప్రభాతవార్త**

ప్రజాస్వామ్య వ్యవస్థలో పార్లమెంటు అసెంబ్లీ అతీతమైన తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి పోచారం శ్రీనివాస్ రెడ్డి మంగళవారం తెలిపారు. పట్టణంలోని ఆచార్య జయశంకర్ మినీ స్టేడియంలో జరిగిన బాలోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి . పాల్గొన్న రైతుబంధు జిల్లా అధ్యక్షుడు అంజిరెడ్డి, బాన్సువాడ మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు. ఈసందర్భంగా స్పీకర్ పోచారం తన సందేశంలో. స్వాతంత్ర్య సమరయోధుడు, భారతదేశ ప్రధమ ప్రధాన మంత్రి జవహర్ లాల్ నెహ్రూ జన్మధినాన్ని బాలల దినోత్సవంగా జరుపుకుంటున్నాం. ప్రజాస్వామ్య వ్యవస్థలో పార్లమెంట్, అసెంబ్లీ అత్యుత్తమైనవి. పార్లమెంట్, అసెంబ్లీ లలో తీసుకున్న నిర్ణయాలు అత్యుత్తమం. శాసన వ్యవస్థ అనేది ప్రజా సమస్యలపై చర్చలు చేసి, అవసరమైన చట్టాలను రూపొందించేది. అంతేకాని రాజకీయాలు చేయడానికి, ఒకరిని మరొకరు వ్యక్తిగతంగా తిట్టుకోవడానికి కాదు. దురదృష్టవశాత్తు సభ్యులు ఈరోజుల్లో సభల సంప్రదాయాలు, విలువలను పక్కన పెట్టి వృధా చేస్తున్నారు. మనతో పాటు స్వాతంత్ర్యం పొందిన అనేక దేశాలు ఈనాడు ఎంతో అభివృద్ధి చెందాయి. మనతో పాటుగా స్వాతంత్ర్యం పొందిన ఇజ్రాయిల్ ఈరోజు అభివృద్ధి లో మనకంటే ఎంతో ముందంజలో ఉన్నది. మనం వెనకబడటానికి ప్రధాన కారణం పరిపాలించే వ్యక్తులలో లోపాలు. ఆలోచించే, విజనరీ ఉన్న నాయకులు పరిపాలించాలి. తీసుకున్న నిర్ణయాలను అమలు చేసే రాజకీయ నాయకులు పాలకులుగా ఉండాలి.



అధికార, ప్రతిపక్షాలు దేశాన్ని, రాష్ట్రాన్ని మంచి బాటలో నడిపించాలి. పార్లమెంట్, శాసనసభలు సరైన పద్ధతిలో వెళ్తే దేశం అభివృద్ధి చెందుతుంది, పేదరికం ఉండదు. దేశానికి అన్నం పెట్టేది రైతులు. రైతులు లేకపోతే ప్రపంచం లేదు. ఈసందర్భంగా విద్యార్థులు నిర్వహించిన మాక్ అసెంబ్లీ కార్యక్రమంలో స్పీకర్ పోచారం గారు పాల్గొన్నారు. తదుపరి బాలోత్సవంలో వివిధ అంశాలపై నిర్వహించిన పోటీలలో విజేతలకు స్పీకర్ పోచారం గారు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో తెరాస నాయకులు కృష్ణారెడ్డి అంజిరెడ్డి భాస్కర్ రెడ్డి జంగం గంగాధర్ దావుద్ టీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గంగపుత్రులు అభివృద్ధి చెందాలన్నదే ప్రభుత్వ ఉద్దేశ్యం

### సభాపతి పోచారం శ్రీనివాస్ రెడ్డి

**బాన్సువాడ నవంబర్15 ప్రభాతవార్త**



గంగపుత్రుడు అభివృద్ధి అభివృద్ధి చెందాలన్నదే తెలంగాణ ప్రభుత్వ ఉద్దేశమని తెలంగాణ శాసనసభాపతి పోచారం శ్రీనివాస్ రెడ్డి మంగళ వారం స్పష్టం చేశారు.సమీకృత మత్స్య అభివృద్ధి పథకంలో భాగంగా రుద్రూరు మండల కేంద్రంలోని ఊర చెరువులో ఉచిత చేప పిల్లలను విడుదల చేసిన తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి ప్రోచారం శ్రీనివాస రెడ్డి ఈసందర్భంగా స్పీకర్ పోచారం మాట్లాడుతూ. మత్స్యకారులు, గంగ పుత్రుల అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికంగా నిధులను కెటాయిస్తుందని తెలిపారు. కులవృత్తుల వారు స్వగ్రామం లోనే ఉపాది పొంది మంచిగా బతకాలన్నదే రాష్ట్ర ప్రభుత్వం ఉద్యేశం.. నిజామాబాద్ జిల్లాలో 883 చెరువులలో ఉచిత చేప పిల్లలను విడుదల చేసారు. ఈరోజు విడుదల చేస్తున్న చేప పిల్ల ధర 1 రూపాయి, సంవత్సరానికి కిలో పెరిగితే వంద రూపాయలు. రాష్ట్ర ప్రభుత్వం 100 కోట్ల రూపాయల ఖర్చుతో ఉచితంగా చేప పిల్లలను అందిస్తే మత్స్యకారులకు ఏడాదికి 10, 000 కోట్ల రూపాయల ఆదాయం లభిస్తుంది. గతంలో శ్రమ మత్స్యకారులుది లాభం దళారులది గా ఉండేది. దళారులు లేకుండా మీరే స్వంతంగా కష్టపడి చేపలను పెంచి అమ్ముకోండి. చేపలను అమ్ముకోవడానికి మత్స్యకారులకు ద్విచక్ర వాహనాలను, వ్యాన్లను సబ్సిడీపై అందించారు. అవసరమైన చోట చేపల మార్కెట్ ల నిర్మాణానికి నిధులను కూడా మంజూరు చేస్తాను. మహిళా మత్స్యకార సంఘాలు కూడా ఏర్పాటు చేసుకోవాలి. ఈ కార్యక్రమంలో గంగపుత్రులు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.